ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 229 శనివారం 29-08-2026 పేజీలు : 8 వెల రూ.3/-

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

### డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చెయ్ జగన్...

# చర్చకు నేను సిద్ధం



**ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని అజ్ఞాని జగన్**

**2024 ఎన్నికల కంటే 2% అదనపు ఓట్లతో స్థానిక ఎన్నికల్లో గెలుస్తాం**

**వెలిగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసింది బాబే - త్వరలో ప్రారంభించేది కూడా చంద్రబాబే**

**ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమన్వయ సమావేశంలో టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 28) :** జగన్‌కు పదోసారి సారి సవాల్ చేస్తున్నా. టైమ్, డేట్ ఫిక్స్ చెయ్, పులివెందులకి అయినా, తాడేపల్లికి కొంపకు అయినా వస్తా, చర్చకు మీరు సిద్ధమా, డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియని వారు నాకు నీతులు చెబుతారా అని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి కార్యకర్తల సమన్వయ సమావేశం శుక్రవారం ఒంగోలులో జరిగింది. ఈ సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ డీఎస్సీ పై 150 కేసులు వేయించినా, విజయవంతంగా పూర్తిచేసి టీచర్ ఉద్యోగాలు భర్తీచేశాం. అదీ మా చిత్తశుద్ధి. మీరు గతంలో నిర్వహించిన గ్రూప్ 1 అవకతవకలపై కోర్టు పర్యవేక్షణలో విచారణ జరుగుతోంది. బాధ్యులపై యాక్షన్ తీసుకోవాలని కోర్టు చెప్పింది. ఈ సంవత్సరమేకాదు, రాబోయే మూడేళ్లు కూడా డిఎస్సీ నిర్వహిస్తాం. జగన్ వాళ్ల తాత వచ్చినా మమ్మల్ని అడ్డుకోలేరు. గొడ్డలిపార్టీ అధ్యక్షుడు జగన్ కు నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందని శాపం ఉంది. వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండా జాతికి అంకితం చేశారు. ఆర్ అండ్ ప్యాకేజీ ఇచ్చి, పనులన్నీ పూర్తిచేస్తే క్రెడిట్ చోరీ అంటున్నారు. ఏనాడైనా ఆయన నిజం చెప్పారా? అన్న గారి నుంచి చంద్రబాబు, వైఎస్సార్, రోశయ్య, కిరణ్ కుమార్‌రెడ్డి, కెసిఆర్ పరిపాలన చూశా. జగన్ లాంటి చేతగాని నాయకుడ్ని నేను ఇంతవరకు చూడలేదన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కలిసికట్టుగా పనిచేస్తే సార్వత్రిక ఎన్నికలకంటే మరో 2శాతం మెజారిటీ ఓట్లతో ఘన విజయం సాధిస్తాం. కార్యకర్తలు మా చుట్టూ కాకుండా ప్రజల చుట్టూ తిరగండి, పదవులు ఇచ్చే బాధ్యత నాది. అభివృద్ధి కార్యక్రమాలపై ఫీడ్ బ్యాక్ ఇవ్వండి. 4లక్షల మంది నాయకులను మై టిడిపి యాప్ ద్వారా మానిటర్ చేస్తున్నాం. పార్టీ ఇచ్చే కార్యక్రమాలను సీరియస్‌గా తీసుకోండి. ఒంగోలు పోతురాజు కాల్వ, నల్లకాలువల అభివృద్ధికి వచ్చే బడ్జెట్ లో నిధులు కేటాయించే బాధ్యత తీసుకుంటా. అవి చేశాక ప్రాధాన్యత క్రమంలో మిగిలినవి పనులు పూర్తి చేస్తాను. అభివృద్ధి, సంక్షేమం మన బాధ్యత. అయితే అది కేవలం పాస్ పోర్టు లాంటిది మాత్రమే. కార్యకర్తలంతా ప్రజలవద్దకు వెళ్లి వారితో మమేకమవ్వండి. అదే మనకు శ్రీరామరక్ష. అహంకారంతో వ్యవహరిస్తే ప్రజలకు దూరం అవుతారు.


**రాష్ట్రం గాడిన పడాలంటే మరో 3సార్లు గెలవాలి :** తెలుగుదేశం పార్టీది

మిగతా 2 లో

### వెలిగొండ నీటి విడుదలకు అడ్డంకులు రాకుండా...

# చూడాలి స్వామి

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల ఆదేశాలతో చెన్నకేశవునికి 1001 కలశాలతో ప్రత్యేక పూజలు**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 28) :** ఈనెల 31వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా నీటి విడుదలకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా ఉండాలని శుక్రవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో ఎమ్మెల్యే సతీమణి కందుల వసంతలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు 1001 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ నుండి బయలుదేరి దోర్నాల బస్టాండ్, సప్తగిరి సెంటర్ మీదుగా కాలేజీ రోడ్‌లో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి ఆలయం వరకు కలశాలు ఎత్తుకొని గోదావరి, కృష్ణ, పెన్నా నది జలాలతో గంగమ్మ తల్లికి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, ఎమ్మెల్యే సతీమణి కందుల వసంతలక్ష్మి, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమార్తె భవ్య నందిని, ఇతర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తితో ఈ ప్రాంత ప్రజలు ఆయనను దైవంగా భావిస్తున్నారని, గత నాలుగు రోజులు నుండి మార్కాపురం నియోజకవర్గంలో వెలిగొండ ప్రాజెక్టు నీటి విడుదలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని ప్రతి రోజు ఒక కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం 1001 మహిళలు కలశాలతో గంగమ్మ తల్లికి గోదావరి, కృష్ణ, పెన్నా జలాలతో అభిషేకం జరిపామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### 30 ఏళ్ల కల సాకారానికి జిల్లా యంత్రాంగం...

# అవిరళ కృషి

**నిరంతరం, అహర్నిశం, తదేక దీక్షతో కర్తవ్య పాలన**

**నిబద్ధత, కార్యదీక్షకు, అలుపెరుగని శ్రమకు తార్కాణంగా జిల్లా కలెక్టర్, జేసీ**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 28) :** కరువు పీడిత మార్కాపురం, వైఎస్సార్ కడప, నెల్లూరు జిల్లాల దాహార్తిని తీర్చే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు 30 ఏళ్ల సుదీర్ఘ కల ఈ నెల 31వ తేదీన సాకారం కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించి, జాతికి అంకితం చేస్తూ జలాలను విడుదల చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి పథంలో ఇది ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోనుంది. ఈ భారీ లక్ష్యం సిద్ధించడం వెనుక జిల్లా యంత్రాంగం యొక్క నిరంతర శ్రమ, ముఖ్యంగా మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత కనబరిచిన దార్శనికత, కార్యదీక్ష అత్యంత కీలకమైనవి.

కలెక్టర్ నేతృత్వంలో అహర్నిశల శ్రమ

**ఉదయం 5 నుండి అర్ధరాత్రి 2 వరకు :** ప్రాజెక్టు పనుల పర్యవేక్షణ, పునరావాస (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీల అమలు, క్షేత్రస్థాయి పరిశీలనల కోసం కలెక్టర్ రోజుకు 20 గంటలకు పైగా నిరంతరం శ్రమిస్తున్నారు. ఉదయం 5 గంటలకే పనుల సమీక్షతో ప్రారంభమయ్యే ఆమె దినచర్య, అర్ధరాత్రి 2 గంటల వరకు ఉన్నతాధికారులతో సమన్వయం

మిగతా 2 లో

# డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చెయ్ జగన్...







పెద్ద కుటుంబం, గత ఎన్నికల్లో జనసేన, బిజెపిలతో కలసి ప్రజల వద్దకు వెళ్లాం, 94శాతం సీట్లు గెలిచాం. మన ఐక్యత కొనసాగాలి. సిఎం, డిప్యూటీ సిఎంలకు క్లారిటీ ఉంది. కనీసం మరో మూడుసార్లు వరుసగా గెలిస్తేనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలం. సోషల్ మీడియాలో ఒకరి పై ఒకరు పోస్టులు పెట్టుకుంటే రాష్ట్రం నష్టపోతుంది. ఐదేళ్లు ఎన్నో ఇబ్బందులు పడ్డాం, దొంగకేసులు పెట్టారు. నా పై 23 కేసులు ఉన్నాయి. అటెంప్ట్ మర్డర్, ఎస్సీ, ఎస్టీ కేసులు, ట్రాక్టర్ ర్యాష్ డ్రైవింగ్ పెట్టారు. జగన్మోహన్‌రెడ్డి మాదిరి నేను కంచుకోటలో పోటీచేయలేదు. 40 ఏళ్లలో గెలవని మంగళగిరిలో 91 వేల మెజారిటీతో గెలిచా, అది నా సత్తా.

జగన్ చేసిన తప్పులకు వైసిపి నేతల బలి

జగన్ చేసిన తప్పుడు పనులకు కొందరు వైసిపి నాయకులు ఈరోజు జైలుకు వెళ్తున్నారు, ఇప్పుడు కులం కార్డు తీస్తున్నారు. జగన్ సిఎం అయ్యాక బిసి సోదరులకు 10శాతం రిజర్వేషన్ తగ్గించి, 17వేలమంది బిసిలకు పదవులు రాకుండా అడ్డుకున్నారు. తమ అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించిన అమర్నాథ్ గౌడ్ ను దారుణంగా చంపేశారు. నందం సుబ్బయ్య, తోట చంద్రయ్యను కిరాతంగా హత్య చేశారు. మాజీమంత్రి సీదిరి అప్పలరాజు కొడుకు యాక్సిడెంట్ చేసి, పరారయ్యాడు. తండ్రి కొడుకు బదులు మరొకరిని ప్రవేశపెట్టారు. చనిపోయిన నిరుపేద కుటుంబాన్ని కనీసం ఆదుకోలేదు. కారుమూరి నాగేశ్వరరావు లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయ్యారు. లిక్కర్ రవాణాలో డబ్బులు కొట్టేశారు. అవినీతి సొమ్మును కోడలు ఎకౌంట్ లో డిపాజిట్ చేశారు. ఈడి గుర్తించింది. మధ్యలో పారిపోయారు. తప్పు చేయకపోతే ఎందుకు పారిపోయారు. ఐబి, సిబిఐ పట్టుకొచ్చారు. దీనికి ప్రభుత్వానికి ఏం సంబంధం, మీరు చేసిన తప్పుల వల్లే జైలుకు వెళుతున్నారు. అధికారంలో ఉన్నపుడు కొల్లు, అచ్చెన్న, అయ్యన్నలపై తప్పుడు కేసులు బనాయించారు. ప్రస్తుత ఎంపి విజయ్ పై తప్పుడు కేసులు పెట్టి అరెస్టుకు ప్రయత్నించారు. వైసిపి పాలనలో అరాచకాలను ప్రజలందరికీ చెప్పాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది.

అహంకారం వద్దు...కలిసి పనిచేయండి..

పార్టీ నాయకులు, కార్యకర్తలకు అహంకారం వద్దు, కలసికట్టుగా పనిచేద్దాం. ఒంగోలులో అద్భుతమైన ఎమ్మెల్యే, ఎంపి ఉన్నారు. సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం. రాష్ట్ర భవిష్యత్తు కోసం మళ్లీమళ్లీ చంద్రబాబును సిఎంగా చేయాలి. చాలా కఠినమైన పరిస్థితుల్లో రాష్ట్రం ఉంది. రూపాయికి 94 పైసలు జీతాలకు సరిపోతోంది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలని చంద్రబాబు అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నారు అని మంత్రి లోకేష్ తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ... ఒంగోలు నగర ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి అమృత్ 2.0 పథకాన్ని చేపట్టాం. కార్పొరేషన్ కు తాజాగా రూ.78 కోట్లు మంజూరైంది, డ్రైన్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. డిజెఆర్ ట్రస్ట్ ద్వారా 6నుంచి 10వరకు 500 మంది పేదపిల్లలను చదివిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకట్రాజు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణరాజు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు జడ్ శివప్రసాద్, ఉత్తరాంధ్ర పార్టీ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఒంగోలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## 30 ఏళ్ల కల ...

చేస్తూ సుదీర్ఘంగా సాగుతోంది.

**యంత్రాంగానికి స్ఫూర్తి :** స్వయంగా కలెక్టరే ముందడుగు వేసి అలుపెరుగని శ్రమను కనబరుస్తుండటంతో, జిల్లాలోని ప్రతి అధికారి, సిబ్బంది అదే నిబద్ధతతో అహర్నిశలు పనిచేస్తున్నారు.

**సమస్యల త్వరిత పరిష్కారం :** సాంకేతిక అడ్డంకులు, భూసేకరణ, గ్రామాల తరలింపు వంటి క్లిష్టమైన సమస్యలను క్షేత్రస్థాయిలోనే ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకుంటూ పనుల్లో వేగం పెంచారు.

**టీమ్ వర్క్-సమన్వయం :** నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పోలీస్, ఇతర సంక్షేమ శాఖల అధికారులందరినీ ఒకే తాటిపైకి తెచ్చి, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంలో కలెక్టర్ విజయ సునీత ఒక సమర్థవంతమైన పరిపాలకురాలిగా నిలిచారు. ఎందరో మహనీయుల కల, లక్షలాది మంది ప్రజల ఆకాంక్ష అయిన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని ఒక చారిత్రక ఘట్టంగా మలిచేందుకు జిల్లా యంత్రాంగం శ్రమిస్తోంది. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో పగలు, రాత్రి తేడా లేకుండా శ్రమిస్తున్న అధికారుల కృషి, నిబద్ధత ప్రాంతీయ అభివృద్ధికి కొత్త దిశను చూపుతున్నాయి.

## నారా లోకేష్‌కు రాఖీ కట్టిన పోతినేని శిరీష



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28) :** టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఒంగోలు పర్యటన సందర్భంగా శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిపాడు మండల టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పి.ఎస్.ఆర్) సతీమణి పోతినేని శిరీష నారా లోకేష్‌కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె నారా లోకేష్‌కు సోదరభావంతో రాఖీ కట్టి, ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

# రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ప్రకాశం జిల్లా పర్యటన దృశ్యమాలిక.....
























షణ్ముఖ వెలుగు SHANMUKHAVELUGU RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక



## అన్నవరం గ్రామసభలో...
# ఎస్ఐ చిన్న పెద్దయ్య అవగాహన

ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు జరుపుకోవాలని పిలుపు



**(షణ్ముఖ వెలుగు, చాపాడు, ఆగస్టు 28) :** చాపాడు మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పల్లెల్లో శాంతిభద్రతల పరిరక్షణపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చాపాడు సబ్ ఇన్స్పెక్టర్ చిన్న పెద్దయ్య గ్రామ ప్రజలతో మాట్లాడి, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమాలు, శాంతిభద్రతలపై పలు కీలక సూచనలు, సలహాలు అందించారు.

ఎస్ఐ చిన్న పెద్దయ్య సూచనలు :ఽశాంతిభద్రతల పరిరక్షణ: త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎటువంటి గొడవలు, వర్గపోరు లేదా అశాంతికి తావులేకుండా ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగం: ప్రజలందరూ ఎలాంటి భయాందోళనలకు లేదా ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

**అక్రమ కార్యకలాపాల పై హెచ్చరిక :** ఎన్నికల సమయంలో మద్యం పంపిణీ, అక్రమ నగదు రవాణా లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులకు సమాచారం ఇవ్వాలి: గ్రామాల్లో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎస్ఐ చిన్న పెద్దయ్య గారితో పా టు ఇతర పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శెట్టివారిపల్లిలో 5 లక్షల లీటర్ల నీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన




**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 28) :** రైతు బాంధవుడు, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృషితో మైదుకూరు పురపాలిక పరిధిలో తాగునీటి వసతుల మెరుగుదలకు మరో అడుగు పడింది. అమృత్ 2.0 పథకంలో భాగంగా శెట్టివారిపల్లి గ్రామంలో 5 లక్షల లీటర్ల సామర్థ్యంతో నిర్మించనున్న నీటి ట్యాంక్‌కు గ్రామ పెద్దలు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ నీటి ట్యాంక్ నిర్మాణం పూర్తయితే మైదుకూరు పురపాలిక పరిధిలోని ప్రజలకు తాగునీటి సరఫరా మరింత మెరుగుపడనుంది. వేసవిలోనూ, నీటి కొరత ఉన్న సమయాల్లోనూ ప్రజలకు నిరంతర తాగునీటిని అందించేందుకు ఈ ట్యాంక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. ప్రజల తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మైదుకూరు పురపాలికలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కి స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## రూ.100 కోట్లతో ఒంగోలు సమీపంలో...
# రాడిసన్ 5 స్టార్ హోటల్

### అంతర్జాతీయ ప్రమాణాలతో రవిశంకర్ గ్రూప్, రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్‌పీ సంయుక్త భాగస్వామ్యంతో నిర్మాణం
### స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు
### రాడిసన్ 5 స్టార్ హోటల్‌కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన





**(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, ఆగస్టు 28) :** బాపట్ల జిల్లాలో ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక రంగాల అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. సంతనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామంలో రూ.100 కోట్ల పెట్టుబడితో నిర్మించనున్న రాడిసన్ హోటల్ కు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, శాఖల మంత్రి నారా లోకేష్ భూమిపూజ, శంకుస్థాపన చేశారు. రవిశంకర్ గ్రూప్, రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్‌పీ సంయుక్త భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ హోటల్ ను నిర్మించనున్నారు. ఒంగోలు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న తొలి 5 స్టార్ హోటల్‌గా ఇది నిలవనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న రాడిసన్ హోటల్‌లో 151 విలాసవంతమైన గదులు, మల్టీ-క్యూసిన్ రెస్టారెంట్, ప్రీమియం బార్, లాంజ్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ పూల్, లగ్జరీ స్పా, అత్యాధునిక ఫిట్‌నెస్ సెంటర్ వంటి వసతులను కూడా ఏర్పాటు చేయనున్నారు. కార్పొరేట్ సమావేశాలు, సదస్సులు, ప్రభుత్వ కార్యక్రమాలు, వివాహాలు తదితర కార్యక్రమాల నిర్వహణకు 2,100 చదరపు మీటర్లకు పైగా విస్తీర్ణంలో భారీ బ్యాంకెట్ హాళ్లు, కాన్ఫరెన్స్ రూమ్‌లను నిర్మించనున్నారు. దీంతో ఒంగోలులో ఎంఐసిఈ, బిజినెస్ టూరిజం కార్యకలాపాలకు మరింత ఊతమివ్వనుంది. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి ఎన్‌హెచ్16కు ఆనుకుని



ప్రాజెక్టు ఏర్పాటు కానుండటంతో పారిశ్రామికవేత్తలు, వ్యాపార ప్రతినిధులు, పర్యాటకులకు ఈ హోటల్ ఎంతో అనుకూలంగా ఉండనుంది. ఒంగోలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత వేగాన్ని అందించనుంది. రాడిసన్ హోటల్ ఏర్పాటుతో నిర్మాణ దశతో పాటు హోటల్ కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత స్థానిక యువతకు ప్రత్యక్ష, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. హాస్పిటాలిటీ, టూరిజం, రవాణా, సేవా రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగ నున్నాయి. వీటితో పాటు సమీప ప్రాంతాల్లో భవిష్యత్‌లో హోటల్ మేనేజ్ మెంట్ సంస్థల వచ్చే అవకాశం ఉంది. కార్యక్రమం అనంతరం తనని చూసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరితో ఫోటో దిగి ఆత్మీయంగా మంత్రి నారా లోకేష్ పలకరించారు. కార్యకర్తల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్ గ్రూప్ చైర్మన్ రవి శంకర్, మంత్రి బాల శ్రీ వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు విజయ్ కుమార్, ఏలూరి సాంబశివరావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, ఎమ్మెల్సీ శ్రీకాంత్, కలెక్టర్ రాజాబాబు, టూరిజం ఏపీ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ యాదవ్, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఏపీ కల్చరల్ కమిషన్ చైర్మన్ పొడపాటి తేజస్వి, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యం, మాజీ ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ, రవిశంకర్ గ్రూప్ సిబ్బందిలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సూచనలను...
# పకడ్బందీగా అమలు చేయాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని వేగవంతం చేయాలి




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 28) :** విజన్ యాక్షన్ యూనిట్స్, పీ 4, పిజిఆర్ఎస్ తదితర అంశాల్లో ముఖ్యమంత్రి సూచనలు, ఆదేశాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ యాక్షన్ యూనిట్స్, పీ4 తదితర అంశాల అమలు పురోగతి పై రాష్ట్రంలోని ఎంపీలు, నియోజకవర్గ ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరితో పాటు జేసీ డాక్టర్ నిధీమీనా హాజరయ్యారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి సమీక్షలో ప్రస్తావించిన అంశాలపై సంబంధిత శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలను అధికారులకు వివరించారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా శాఖల వారీగా చర్యలు చేపట్టి, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. విజన్ యాక్షన్ యూనిట్స్‌కు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఆయా కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి సత్వర పరిష్కారం చూపాలని సూచించారు. అలాగే పీ4 కార్యక్రమం ద్వారా అర్హులైన కుటుంబాలు, పేదలు, వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సమర్థవంతంగా అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో శాఖల మధ్య సమన్వయం మరింత పెంచాలని, క్షేత్రస్థాయిలో కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను కాలపరిమితిలోగా పూర్తి చేసి, సాధించిన పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షకు తీసుకురావాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని, ముఖ్యమంత్రి సూచనలు, ఆదేశాల అమలులో ఎలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీఓ హజరతయ్య, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, జీఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి ప్రతాప్ రెడ్డి, ఏపీఐఐసీ జెడ్ఎం శ్రీనివాసమూర్తి, సమగ్ర శిక్ష ఏపీసీ అనురాధ, కేఎంసీ కమిషనర్ భవానీ ప్రసాద్‌లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శంకుస్థాపన చేసిన చంద్రబాబు బే...
# ఈనెల 31న ప్రారంభోత్సవం

### వెలుగొండ ద్వారా మూడు జిల్లాలకు తాగునీరు సాగునీరు - -సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు
### నిర్వాసితులు ఆస్తులు కోల్పోయిన నిర్వాసితులు - -ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 28) :** మూడు జిల్లాలకు సాగునీరు త్రాగునీరు అందించి వెలిగొండ ప్రాజెక్టు ప్రజల పాలిట వరప్రసాద్ అని ఫ్లోరైడ్ కరువుల నుంచి విముక్తి కల్పించే సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని భారీ నీటి ప్రదర్శన మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. మార్కాపురం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్లోరైడ్ కరువు నుంచి విముక్తి కల్పించాలన్న సంకల్పంతో 1996 మార్చి 5వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు. మూడు దశాబ్దాలుగా నిరీక్షణకు ఈ నెల 31 వ తేదీన చంద్రబాబు ప్రారంభోత్సవంతో తెరపడనుంది అన్నారు. హెడ్ రెగ్యులేటర్ పెన్ హౌస్ టన్నెల్లు నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేయడం జరిగిందని వైకాపా ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను దగా చేసిందన్నారు. చేపట్టామన్నారు. రెండువేల క్యూసెక్కుల నీరు సామర్థ్యం కలిగిన ఫీడర్ కెనాల్ కు రంధ్రాల పడి గ్రామాల మీదకి వరద నీరు పడుతున్న అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం 2026 జనవరిలో రూ.460 కోట్లతో లైనింగు వారు నిర్మాణ పనులను చేపట్టి శరవేగంగా పూర్తి చేశామన్నారు. వెలుగొండ ప్రాజెక్టు డిజైన్లు వాల్ నిర్మాణం లైనింగ్ పనులు ఉన్నప్పటికీ గొడ్డలి పార్టీ పట్టించుకోలేదని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రూ.900 కోట్ల రూపాయలు పరిహారం ఇవ్వగా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 40 రోజుల వ్యవధిలో రూ.680 కోట్లు ఇవ్వడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి నిర్వాసితుడికి పరిహారం ఇవ్వడం జరుగుతుందని ఆఖరి నెరవ స్థితి వరకు ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 11 ముంపు గ్రామాల



ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలను అపాసం చేశారన్నారు. రెండేళ్ల కూటమిపాలనలో సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సాధించామన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడేనా పోలవరం ప్రాజెక్టు ఒకవైపు శరవేగంగా పనులు నిర్వహిస్తున్నామని వెలుగొండ ప్రాజెక్టును ఈనెల 31వ తేదీన అన్ని పనులు పూర్తిచేసి జాకిటికి అంకితం చేయనున్నారు. మూడు జిల్లాలకు సాగునీరు త్రాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమం ఆవిష్కరణ కానుంది అన్నారు. ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులు రెండవ టెనాల్లోని టివిఎం తొలగింపు పనులను శరవేగంగా ప్రజలకు గ్రామాలలో ప్రజల అభ్యర్థుల మేరకు కమిటీలు వేసి ఇంటింటి సర్వే చేసి అర్హులైన వారందరికీ పరిహారం అందించడం జరిగిందన్నారు. వెలుగొండ జలాలతో లబ్ధి పొందే వారి కంటే నిర్వాసితులు ఒక మెట్టు పైన ఉంటారన్నారు. కరువు ప్రాంతాలలో వెలిగొండ జనాలతో ప్రజలు ఆనందతో అన్నారు.

**ప్రతి ఒక్కరికి పరిహారం ఇస్తాం...**

సోషల్ ఎకనామిక్స్ సర్వే లో ఉండి లేకపోయినా రెండింటిలో లేకపోయినా పరిహారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మిస్సయిన ప్రతి పేరును పరిగణంలోకి తీసుకొని పరిహారం అందించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్లోనే ఓ సెల్ ఏర్పాటు



చేస్తున్నామని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిపై విచారణ చేసి పరిహారం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నిర్వాసితుడికి పరిహారం అందించాలన్న ఉద్దేశంతో మరొక 169 కోట్లు రూపాయల ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పరిహారం పొందడం జరుగుతుందన్నారు. ఇటువంటి ఆందోళనలకు గురికా వద్ద ప్రతి ఒక్కరికి పరిహారం అందిస్తామని భరోసా కల్పించారు.

**18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి రెండు లక్షల ఎక్స్గ్రేషియా**

వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాలలోని 18 సంవత్సరాల నిండిన యువతకు రెండు లక్షల రూపాయల మేరకు ఎక్స్గ్రేషియా ఇవ్వటం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. 2019 నుంచి 26 వరకు 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరికి 2 లక్షల రూపాయలకు ఎక్స్ గ్రేసి అర్హులు అన్నారు. జాబితా ఆధారంగా యువతి యువకులు అందరికీ రెండు లక్షల రూపాయలు పరిహారం పంపిణీ చేస్తామన్నారు. యువతను నిరుత్సాహ పడకుండా ధైర్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ఎక్స్గ్రేషియా ప్రకటించడం అదృష్టంగా భావించామన్నారు. ఎక్కడ లేని విధంగా వెలుగొండ నిర్వహిస్తులలోని యువతకు ఎక్స్గ్రేషియా ఇవ్వటం ప్రత్యేకత అన్నారు.

**మహిళలకు రక్షాబంధన్ కింద చీర పసుపు కుంకం**

వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాలలోని ఏడువేల కుటుంబాల మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రక్షాబంధన్ ద్వారా పసుపు కుంకుమ చీర పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని సోదరీమణులకు ఈ ఆనుకను ముఖ్యమంత్రి అందజేయనున్నారు. ప్రతి మహిళకు పసుపు కుంకుమ గాజులు చీర పెట్టి ఒక కిట్టుగా అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు.

**నెలరోజులకు ముంపు గ్రామాల నిర్వాసితులకు నిత్యవసర సరుకులు పంపిణీ**

ముంపు గ్రామాలలోని నిర్వాసితులకు నెల రోజులకు సరిపడు నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. కందిపప్పు బియ్యం నూనె సబ్బులు గోధుమపిండి వీటన్నిటిని ఒక ప్రత్యేక కిట్టుగా నిర్వాసితులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. సొంత ప్రాంతాలను వదిలి వెళ్ళిపోతున్న త్యాగధనులకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిత్యవసరకులు పంపిణీ చేసే క్రియను ప్రభుత్వం చేపట్టిందన్నారు. అధికార యంత్రాంగం ప్రతినిర్వాసుడికి అత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరీక్షన్ బాబు, ఆర్డీఓ శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తగా పనిచేస్తే గుర్తింపు... తప్పకుండా వస్తుంది

### టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు
### పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇవ్వడమే నాయకత్వం
### ఆ గుర్తింపును మరింత బాధ్యతగా మార్చుకోవడమే నిజమైన కార్యకర్త లక్షణం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28) :** ఒంగోలులో అమృత్ 2.0 పథకం కింద అండర్ గ్రౌండ్ వాటర్ పైప్‌లైన్ పైలాన్ ఆవిష్కరణతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఐటీ, మానవ వనరుల అభివృద్ధి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కార్యకర్తల సమావేశంలో కలుసుకోవడం ఎంతో సంతోషంగా అనిపించింది. "సూపర్ పాలనలో తొలి అడుగులు" కార్యక్రమంలో ఉత్తమ కార్యకర్తగా "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో ఉత్తమ కార్యకర్తగా మై టిడిపి యాప్‌లో నియోజకవర్గ స్థాయిలో రెండో ర్యాంక్ సాధించినందుకు ప్రశంసా పత్రంతో మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా సత్కారం, ప్రశంసా పత్రం అందుకోవడం నా రాజకీయ జీవితంలో ఒక మధురమైన జ్ఞాపకం. అంతేకాదు ప్రతి కార్యకర్తతో నారా లోకేష్ ఆత్మీయంగా ఫోటో దిగడం, కార్యకర్తలను ప్రోత్సహించిన తీరు టీడీపీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ గౌరవం నాకు ముగింపు కాదు. ఇది మరింత బాధ్యతకు తొలి అడుగు. పార్టీ కోసం మరింతగా పనిచేయడానికి ప్రేరణ. ప్రతి బూత్‌లో టీడీపీని మరింత బలోపేతం చేయాలనే సంకల్పం. నా కృషిని గుర్తించి ప్రోత్సహించిన నారా లోకేష్‌కి హృదయపూర్వక నమస్కారాలు, ప్రత్యేక ధన్యవాదాలు. పదవి కోసం కాదు పార్టీ కోసం ప్రచారం కోసం కాదు ప్రజల కోసం. గుర్తింపు కోసం కాదుడ తెలుగుదేశం గెలుపు కోసం నాకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి నారా లోకేష్‌కు...
## శ్రీ హర్షిణి విద్యార్థుల ఘన స్వాగతం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28) :** ప్రకాశం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఒంగోలులోని శ్రీ హర్షిణి మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. మంత్రి రాక సందర్భంగా కళాశాల ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మంత్రి నారా లోకేష్ కు పూల బొకే అందజేసి సాదరంగా ఆహ్వానించారు. కళాశాల విద్యార్థినులు సైతం పూల బొకేలతో మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ను ప్రత్యక్షంగా చూసిన విద్యార్థినులు ఆనందంతో కేరింతలు కొట్టడంతో కళాశాల ప్రాంగణం మారుమోగింది. ఐటీ కంపెనీలు తీసుకొచ్చి, ఉద్యోగాలు కల్పిస్తున్న మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు అంటూ విద్యార్థినులు ప్లకార్డులు ప్రదర్శించారు. విద్యార్థినిలతో మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా ముచ్చటించారు. మంత్రి రాకతో విద్యార్థుల్లో ప్రత్యేక ఉత్సాహం కనిపించింది. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, జి శివరాం, డీన్ దాది ఆంజనేయులు, కళాశాల ప్రిన్సిపాల్స్ వెంకటరామయ్య, నారాయణ, రమేష్ బాబు, ఏడుకొండలు, నాగేంద్ర, ఏఓలు ప్రతాప్, గిరీష్, విద్యాసంస్థల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒంగోలు నగరానికి 24 గంటలు
## తాగునీటి సరఫరా దిశగా కీలక అడుగు

### నగర ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
### ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు,
### నాణ్యమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
### రంగరాయుడు చెరువులో అమృత్ 2.0 తాగునీటి ప్రాజెక్టును ప్రారంభించిన మంత్రి నారా లోకేష్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28) :** ఒంగోలు నియోజకవర్గంలోని రంగరాయుడు చెరువులో అమృత్ 2.0 త్రాగునీటి ప్రాజెక్టును విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఒంగోలు నగర ప్రజలకు 24 గంటలు తాగునీటి సరఫరా అందించే దిశగా రూ.424.42 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. ప్రాజెక్టులో భాగంగా ఒంగోలు నగరంలోని మొత్తం 35 డిస్ట్రిబ్యూషన్ జోన్లను రీ-జోనింగ్ చేసి, 605.30 కిలోమీటర్ల పొడవున తాగునీటి పంపిణీ నెట్‌వర్క్ అభివృద్ధి చేశారు. దీని ద్వారా 51,340 హౌస్ సర్వీస్ కనెక్షన్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి ఇంటికీ మెరుగైన తాగునీటి సరఫరా అందనుంది. నగరంలో నీటి సరఫరా వ్యవస్థను ఆధునీకరించి, ప్రజలకు నిర్ణీత సమయాల్లో మాత్రమే కాకుండా 24 గంటలూ తాగునీరు అందుబాటులో ఉండేలా చేయడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం. పెరుగుతున్న ఒంగోలు నగర అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమర్థవంతమైన, స్థిరమైన నీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, విజయ్ కుమార్ స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీ మహిళా కార్యకర్తల ఆప్యాయతే కొండంత బలం

### తోబుట్టువులు లేని నాకు మీరే నా అక్కలు, చెల్లెళ్లు - టీడీపీ మహిళా కార్యకర్తలతో నారా లోకేష్ భావోద్వేగం
### రాఖీలు కట్టి యువనేతకు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపిన మహిళా కార్యకర్తలు









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28) :** టీడీపీ మహిళా కార్యకర్తల ఆప్యాయత, అండదండలు తనకు కొండంత బలమని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఒంగోలు పర్యటనలో భాగంగా టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశానికి హాజరైన మంత్రి నారా లోకేష్‌కు టీడీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు ఆత్మీయంగా రాఖీలు కట్టారు. రక్షాబంధన్ సందర్భంగా మహిళా కార్యకర్తలు తనకు రాఖీలు కట్టడంతో మంత్రి లోకేష్ భావోద్వేగానికి గురయ్యారు. రాఖీలు కట్టిన మహిళా కార్యకర్తలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో ఆత్మీయంగా మాట్లాడారు. "నాకు తోబుట్టువులు లేకపోయినా.. మీరు నన్ను సొంత అన్న, తమ్ముడిలా ఆదరిస్తున్నారు. మీరే నా అక్కలు, నా చెల్లెళ్లు. మీరు చూపిస్తున్న ఆప్యాయత, అందిస్తున్న అండదండలే నాకు కొండంత బలం" అని మంత్రి నారా లోకేష్ అన్నారు.

## మైదుకూరు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో...
## పోలీసు శాఖ ప్రత్యేక నిఘా

### కృష్ణాపురంలో ఎస్ఐ కత్తి వెంకటరమణ "పల్లె నిద్ర" - కృష్ణాపురం గ్రామంలో ప్రజలకు శాంతిభద్రతలు - ఎన్నికల నిర్వహణపై ఐదు ముఖ్యమైన సూచనలు





**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 28) :** రాబోయే మైదుకూరు మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత, భయరహిత, పారదర్శక వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. కడప జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) నచికేత్ విశ్వనాథన్ ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్, మైదుకూరు అర్బన్ సీఐ రమణారెడ్డి, సూచనల మేరకు మైదుకూరు ఎస్ఐ కత్తి వెంకటరమణ గురువారం రాత్రి మైదుకూరు మున్సిపల్ పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి గ్రామంలోనే బస చేసిన ఎస్ఐ, స్థానిక ప్రజలు, వివిధ వర్గాల వారితో నేరుగా సమావేశమై గ్రామంలోని శాంతిభద్రతల పరిస్థితి పై ఆరా తీశారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణ, చట్టాల పట్ల అవగాహన కల్పిస్తూ 5 ముఖ్యమైన సూచనలు చేశారు.

**స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగం :** ప్రతి ఒక్కరూ ఎలాంటి భయాందోళనలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో తమ ప్రజాస్వామ్య హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలి. ప్రలోభాలకు దూరంగా ఉండాలి మద్యం, డబ్బు లేదా ఇతర రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా నీతివంతంగా ఓటు వేయాలి.

ఫ్యాక్షన్, పాత కక్షలపై కఠిన చర్యలు : ఎన్నికల సాకుతో పాత కక్షలు, ఫ్యాక్షన్ గొడవలు లేదా విభేదాలను మళ్లీ లేపాలని చూస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు.

సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా : వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అబద్ధపు ప్రచారాలు చేస్తే చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. గ్రామంలో అనవసర ఘర్షణలు తలెత్తకుండా, మున్సిపల్ ఎన్నికలు ముగిసే వరకు ప్రశాంత వాతావరణం నెలకొనేలా గ్రామ పెద్దలు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ప్రజల భద్రతే తమ మొదటి ప్రాధాన్యత అని ఎస్ఐ కత్తి వెంకటరమణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందచేసిన పోతినేని శ్రీనివాసరావు, (పిఎస్ఆర్) దంపతులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28) :** సంతనూతలపాడు నియోజకవర్గంలోని చదలవాడ గ్రామానికి జాతీయ ప్రధాన కార్యదర్శి, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వచ్చిన సందర్భంగా ఆయనను మద్దిపాడు మండలం టీడీపీ సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పీఎస్ఆర్), శిరీష దంపతులు కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాల పై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌కి సపోర్ట్ ఇచ్చి అభ్యర్థులు గెలిచే విధంగా కృషి చేయాలని పోతినేని శ్రీనివాసరావుకి తెలిపారు.

## ఘనంగా ఎస్ఎస్ఎన్‌లో...
## రక్షా బంధన్ వేడుకలు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28) :** ఒంగోలులోని డిగ్రీ కళాశాలలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షా బంధన్ కేవలము అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక మాత్రమే కాకుండా, పరస్పర గౌరవం, ప్రేమ, బాధ్యతలకు ప్రతీక అని విద్యార్థులు కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండ ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ సంస్కృతి సంరక్షణ సమితి జిల్లా ప్రెసిడెంట్ తడికి మల్లా హరిప్రసాద్‌రావు మట్లాడుతూ రక్షా బంధన్ పండుగ మనలో సోదరభావం, మానవత్వం, పరస్పర సహకారం వంటి విలువలను పెంపొందిస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మరొక ముఖ్య అతిథి ఆర్ఎస్ఎస్‌లో నెల్లూరు, ప్రకాశం జిల్లా మీడియా ఇంఛార్జి మక్కపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాఖీ అనగా రక్షణా బంధం అని, ఇది అన్నా చెల్లెళ్ళ, అక్కా తమ్ముడ్లు జరుపుకునే మహోత్తర పండుగ అని, చెల్లి తన అన్నయ్య మహోన్నతర శిఖరాలకు ఎదగాలని కోరుకునే అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ అని తెలియచేశారు. అనంతరం విద్యార్థులకు రాఖీలు కట్టి, సోదరభావం, ప్రేమ, ఆత్మీయతను చాటుకున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు టి రాజేంద్రబాబు, బి శ్యామల, వి సౌజన్య, డి హనుమారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ టి రాజ శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వై శివానందరెడ్డి, అధ్యాపకులు ఆర్ జోసెఫ్, వై పూర్ణ చంద్రారావు, వి నారాయణరావు, పి అబ్దుల్ గఫూర్, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో 20 మంది మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్

### మహనీయుల సేవలు భావితరాలకు తెలియజేయడమే లక్ష్యం - ప్రకాశం జిల్లా సంస్కృతి, పశుసంపదకు ఒంగోలు గిత్త (ఎద్దు) ప్రతీక మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరణ

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 28) :** సమాజానికి విశిష్ట సేవలందించిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్ ఫ్లై ఓవర్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన 20 మంది ప్రముఖుల విగ్రహాలను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఒంగోలు నగరానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచే ఒంగోలు గిత్త విగ్రహాన్ని కూడా మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు.

స్ఫూర్తిదాతల ఆలోచనలు

**నేటి యువతకు తెలియజేసేలా విగ్రహాల ఏర్పాటు :** కిమ్స్ హాస్పిటల్ జంక్షన్ వద్ద 20 మంది ప్రముఖుల విగ్రహాల ఏర్పాటు ఒంగోలు నగరానికి మరో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వివిధ రంగాల్లో స్ఫూర్తిదాయక సేవలు అందించిన మహనీయులను స్మరించుకునే అవకాశం కల్పించడం ద్వారా వారి గొప్పతనాన్ని నేటి తరానికి పరిచయం చేసే లక్ష్యంతో విగ్రహాలను ఏర్పాటు చేశారు. వారి జీవితాలు, సేవలు, స్ఫూర్తిదాయకమైన ఆలోచనలు నేటి యువతకు, భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని మంత్రి లోకేష్ అన్నారు. సామాజిక, సాంస్కృతిక, విద్యా, రాజకీయ, సాహిత్య తదితర రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖుల విగ్రహాలను ఒకేచోట ఏర్పాటు చేయడం అభినందనీయమని లోకేష్ అన్నారు. ప్రజలకు నిత్యం కనిపించే ప్రాంతంలో ఈ విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆయా మహనీయుల సేవలు, త్యాగాలు, వారి ఆశయాలు ప్రజలకు మరింత చేరువవుతాయని తెలిపారు.

**ఒంగోలుకు మరో ప్రత్యేక ఆకర్షణగా ఒంగోలు గిత్త విగ్రహం :** ఒంగోలు జాతి పశువులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక గుర్తింపును చాటిచెప్పేలా కిమ్స్ ఆసుపత్రి జంక్షన్ వద్ద ఒంగోలు గిత్త విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఏర్పాటు చేశారు. ఒంగోలు గిత్త విశిష్టతను భావితరాలకు పరిచయం చేయడంతో పాటు, ప్రకాశం జిల్లా సంస్కృతి, పశుసంపదకు ఇది ప్రతీకగా నిలవనుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఆనం రాంనారాయణరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, ఉగ్ర నరిసింహారెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించిన విగ్రహాలు :** రొండా నారపరెడ్డి, మాజీ మంత్రి, మాజీ ఎంపీ, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. దర్శి చెంచయ్య, స్వాతంత్ర్య సమరయోధుడు. మాదాల నారాయణ స్వామి, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, భారత్-చైనా మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు. నీలంరాజు వెంకట శేషయ్య, తెలుగు సాహితీవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ పాత్రికేయులు. కత్తి చంద్రయ్య, ప్రకాశం జిల్లా మొట్టమొదటి కలెక్టర్. వరదా శ్రీరాముల నాయుడు, ఒంగోలు తొలి పురపాలక సంఘ అధ్యక్షులు, నాలుగు సార్లు చైర్మన్‌గా సేవలు. బివియల్ నారాయణ, 'పావలా డాక్టర్' పేదల డాక్టర్‌గా పేరుగాంచిన వైద్య శిఖామణి. క్లౌ జాన్ ఎవరెట్, సామాజిక సేవకులు. గోరంట్ల వెంకన్న, మహాదాత. భద్రిరాజు కృష్ణమూర్తి, ఆధునిక ద్రావిడ భాషాశాస్త్ర పితామహుల్లో ఒకరు. భానుమతి రామకృష్ణ, ప్రముఖ నటి, నిర్మాత, దర్శకురాలు, స్టూడియో అధినేత్రి, రచయిత్రి, గాయని, సంగీత



దర్శకురాలు. గరికపాటి వరలక్ష్మి, ప్రముఖ నటి, గాయని, నిర్మాత, దర్శకురాలు. టి కృష్ణ, ప్రముఖ దర్శకులు, నిర్మాత, రచయిత. పద్మశ్రీ షేక్ చినమౌలానా, ప్రముఖ నాదస్వర విద్వాంసులు. ధారా రామనాథశాస్త్రి, నాట్యావధాని, ప్రముఖ సాహితీవేత్త. నాగభైరవ కోటేశ్వరరావు, ప్రముఖ కవి, సాహితీవేత్త, సినిమా మాటల రచయిత. కలేకూరి ప్రసాద్, కవి, రచయిత, అనువాదకులు, దళిత విప్లవకర్త. పైడి తెరేష్ బాబు, ప్రముఖ హార్మోనిస్ట్, తబలా వాయిద్యకారులు, కవి, గాయకుడు, రచయిత, దళిత సాహితీవేత్త. మల్లవరపు జాన్, రచయిత, కవి, సాహితీవేత్త. బండారు రామారావు, నాటక సమాజ నిర్వాహకులు, ఉపాధ్యాయులు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com